సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
బుధవారం 5 మార్చి 2025 : పేజీలు 8

# కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## - బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

**రాజంపేట, మేజర్ న్యూస్:**
కేంద్రీయ విద్యాలయాలోని సమస్యలను పరిష్కరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల వినతి మేరకు ఆయన మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది కొరత ఉన్నట్లు తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన సాయి లోకేష్ ఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ కమిషనర్ నిధి పాండేను చరవాణి ద్వారా సంప్రదించి సమస్యను మెయిల్ ద్వారా తెలియజేయగా... త్వరలోనే మిగతా 2లో




# నో వర్క్....
# సంతకం పెట్టు... జీతం పట్టు...

## ఒకట్రైనా రెండ్రైనా మన పొలంలోనే!

“పని చేసేదేమో అల్లుడిగారి పొలంలోనా! మెక్కేదేమో అల్లుడిగారి కూడా! దేవుడిచ్చిన నిఖార్సయిన ఎరువు తీసుకెళ్లి ఏసేది రాయుడి గారి తోటలోనా? రేయ్ నువ్వేసిన ఎరువు మన తోటలో మిగతా 2లో



“ముందు చూస్తే మున్సిపాలిటీ.. ఎనక చూస్తే పర్సనాలిటీ” సాధారణంగా ఈ డైలాగ్ అందానికి సంబంధించి వాడుతూ ఉంటారు. కానీ రాజంపేట మున్సిపాలిటీలో అధికార దుర్వినియోగానికి అచ్చుగుద్దినట్టు సరిపోవడంతో ఇక్కడ కూడా వాడాల్సి వచ్చింది. రాజంపేట మున్సిపాలిటీలో మొత్తం 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు ఇస్తోంది. అంటే వీళ్లంతా మున్సిపాలిటీ ఉద్యోగులు. అయితే వారిలో డ్యూటీ చేసేవాళ్లలో 40 మంది విఐపి ఉద్యోగుల్ల పనిచేయకుండానే జీతాలు తీసుకుంటున్నారు. వీళ్లంతా అప్పట్లో వాళ్లకు ఉద్యోగాలు ఇప్పించిన పర్శనాలిటీల (వైఎస్సార్సీపీ నాయకుల) ఇళ్లలోనే పని చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభివృద్ధిలో రాజంపేట మున్సిపాలిటీ ముందంజలో లేకపోయినా అవకతవకల్లో, అవినీతిలో మాత్రం ఎవ్వరికి అందనంత అభివృద్ధి సాధించిందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

- -నాయకుల ఇళ్ళల్లో ప్రభుత్వ జీతగాళ్ళు
- -జీతం మున్సిపాలిటీలో,,, సేవలు పొలిటిషియన్ ఇళ్లలో,,,
- -ముందు చూస్తే మున్సిపాలిటీ,,,
- -ఎనక చూస్తే అవినీతి పర్శనాలిటీ,
- -రాష్ట్రమంతా ఒక ఎత్తయితే రాజంపేట మరో ఎత్తు,,,
- -మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్‌లో మాయగాల్ల జోరు,,,

2లో

## సీజన్ ఆరంభంలోనే పతనమైన టమోట ధరలు



2లో




- ఆర్థిక నష్టాలతో అన్నదాతల సతమతం
- కనీసం పంట పెట్టుబడి చేతికందని వైనం
- ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకోలు

## నామినేటెడ్ పోస్టులపై గంపెడాశలు?

## అన్నమయ్య జిల్లాలో అదృష్టం ఎవరికో?

2లో



- -ఈసారైనా కష్టపడ్డ వారికి ఫలితం ఉందా?
- -కార్యకర్తలలో అసంతృప్తి తొలగించేనా?

అధిష్టానం మనసులో ఉన్నది ఎవరు?

### నామినేటెడ్ పోస్టులపై గంపెడాశలు?

# అదృష్టం ఎవరికో?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అధికారంలోకి వస్తే కార్యకర్తలకు పెద్దపీట వేస్తాం, కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకునికి సముచితస్థానం కల్పిస్తాం అని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం కార్యకర్తలు సంతృప్తిగా ఉన్నారా అంటే కచ్చితంగా లేరనే సమాధానం వినిపిస్తుంది. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు కొన్ని నామినేటెడ్ పోస్టులను కేటాయించిన అవి కేవలం రైల్వే కోడూరు ప్రాంతానికే ఉండడంతో మిగిలిన నియోజకవర్గల నాయకులు మార్చ్ మార్చి నెల ఆఖరిలో వెలువడే నామినేటెడ్ పోస్టుల జాబితాలో తమకు అదృష్టం వరిస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి, అనేక కేసులతో అటు కుటుంబాన్ని, ఇటు ఆరోగ్యాన్ని, ధనాన్ని పోగొట్టుకొని ఇబ్బంది పడిన అనేకమంది నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతుండడంతో కార్యకర్తల్లో ఉన్న అసంతృప్తిని పోగొట్టేందుకు అధిష్టానం కూడా కష్టపడ్డ కార్యకర్తలకు పెద్దపీట వేసేందుకు వడపోత కార్యక్రమాన్ని సిద్ధం చేసిందని, కచ్చితంగా పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు ఇచ్చే దిశగా అధిష్టానం ఆలోచన చేస్తుందని సమాచారం అందుతుంది. ఇప్పటికే స్థానికంగా అధికారుల విషయంలోనూ, కేసుల విషయంలోనూ, పనుల విషయంలోనూ అసంతృప్తిగా ఉన్న క్యాడర్ ను సంతృప్తి పరచాలంటే నిజమైన కార్యకర్తలకు పట్టం కడితే భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా పార్టీ కోసం పనిచేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడతారని, అలా కాకుండా వలసలకు, వలస వాదులకు, డబ్బున్న వారికి, పైరవీలకు తలొగ్గి అసలైన కార్యకర్తలకు అన్యాయం జరిగితే మాత్రం కార్యకర్తల ఆగ్రహానికి పార్టీలు గురికావాల్సి వస్తుందని, అందుకే అధిష్టానం క్షుణ్ణంగా పరిశీలించి పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తా

**(మొదటి పేజీ తరువాయి)** ఉపాధ్యాయులను నియమించి సమస్యను పరిష్కరిస్తానని నిధి పాండే హామీ ఇచ్చారు. ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాఠశాలలోని 16 మంది బాలికలు జాతీయస్థాయికి ఎంపికై రాజస్థాన్ లో ఆడటం జరిగింది అని ఉపాధ్యాయ బృందం స్థాయిలోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వారికి శిక్షణ కొరకు సరైన ఆటస్థలం లేదని, కేంద్రీయ విద్యాలయ కు పక్కనే ఉన్న జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వారికి శిక్షణ కొరకు అనుమతి మంజూరు చేస్తే విద్యార్థినిలు జాతీయస్థాయిలో రాణించి పాఠశాలకు, రాజంపేట ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని కోరారు. వెంటనే స్పందించిన సాయి లోకేష్ ఆట స్థలం అనుమతి కొరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు కృష్ణ యాదవ్, సుబ్బరాయుడు, రమణ, ప్రసాద్ రెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి




**రాయచోటి, మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ , సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి లోని శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు మెగా ఉద్యోగ మెళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళ ఈ నెల 8వ ( శనివారం) తేదిన నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగమేళలో టెక్ మహీంద్రా, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఏజిల్ ఎయిర్పోర్ట్ సర్వీసెస్, అడక్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆధ్య హెచ్ఆర్ సొల్యూషన్స్, నియో లింక్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్, బిగ్‌సి, ఫోన్ పే ఫ్లిప్ కార్ట్, అపోలో ఫార్మసీ తదితర కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. కావున జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగామెళను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.

# సీజన్ ఆరంభంలోనే పతనమైన టమోటో ధరలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** టమోటో ధరలు అమాంతం పతనమయ్యాయి.దీంతో కనీసం వంట సాగుకు వెచ్చించిన ఖర్చు కూడా చేతికి రాకపోవడంతో అన్నదాతలు ఆర్థిక నష్టాలతో సతమతమవుతున్నారు. మదనపల్లి,తంబళ్లపల్లి,పుంగనూరు,పీలేరు నియోజకవర్గాల్లో రైతులు వరి తర్వాత ఎక్కువ హెక్టార్లలో టమోటా పంట సాగు చేస్తుంటారు.గతంతో పోల్చుకుంటే పంట సాగు ఖర్చు,కూలి రేట్లు రెట్టింపు అయ్యాయి.ప్రస్తుతం ఒక ఎకరా టమోటా సాగు చేయడానికి రూ.లక్ష నుండి 1.50 లక్షల వరకు ఖర్చు చేయవలసి వస్తోంది.కొంతమంది రైతులు సొంత పొలంలో టమోటా సాగుచేస్తూ ఉండగా మరి కొంతమంది రైతులు భూమి కౌలుకు తీసుకొని ఈ పంట సాగు చేస్తారు.అయితే కౌలు చేసుకునే రైతులకు అదనపు భారం పడుతుంది.ఇకపోతే టమోటా నాటినప్పటినుండి పంట చేతికి వచ్చేవరకు ఛీడలు,తెగుళ్ల బారి నుండి నుండి కాపాడుకునేందుకు తరచూ క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాల్సి ఉంది.ఒక్కోసారి టమోటాకు మంచి ధర లభిస్తున్నప్పటికీ,ఒక్కోసారి ధరలు పతనం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తాము పండించిన టమోటాలను ఆసియాలోనే ప్రసిద్ధిగాంచిన మదనపల్లె పట్టణం,నీరుగట్టువారి పల్లిలోని టమోటో మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు.కొన్ని సమయాల్లో ఇతర ప్రాంతాలలో టమోటా సాగు తక్కువ ఉన్నప్పుడు ఇక్కడ ధరలు ఎక్కువగా ఉంటాయని,అదేవిధంగా అన్ని ప్రాంతాల్లో టమోటా సాగు ఎక్కువ ఉన్నప్పుడు ఇక్కడ ధరలు లేకపోవడం సర్వసాధారణం.ప్రస్తుతం నీరుగట్టువారిపల్లి టమోటో మార్కెట్ మొదటి రకం 30 కేజీల క్రేట్ ధర రూ.80 నుండి రూ.150 వరకు పలుకుతుండగా,రెండవ రకం క్రేట్ ధర రూ.40 నుండి రూ.80 వరకు మాత్రమే పలుకుతోంది.దీంతో రైతులు తీవ్రనష్టాలను చవిచూసి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి టమోటాను సాగు చేస్తే ధరలు పడిపోవడంతో తమకు తీవ్ర నిరాశ ఎదురైందన్నారు.ముఖ్యంగా రసాయన మందులు పిచికారి చేయడానికి వేలాది రూపాయలు,ప్రస్తుతం దినసరి కూలీ రూ.500 నుండి రూ.700 పెరిగిపోవడం రైతులకు మరింత భారంగా మారాయి.పంట పెట్టుబడి చేతికి రావాలన్నా,ఆదాయం దక్కాలన్నా క్రేట్ ధర కనీసం రూ.500 నుండి రూ.700 వరకు పలకాలన్నారు.అయితే వ్యాపారులకు ఇతర ప్రాంతాల్లో సరుకు లభిస్తుండడంతో అటు నుంచి ఆటే వెళ్లిపోతున్నారు.ఇది ధరల పతనానికి ఒక కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.వేసవిని టమోటా సీజనుగా ఇక్కడ రైతులు పరిగణిస్తారని,సీజన్ ఆరంభంలోని ఇలా ధరల పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్,మే,జూన్ మాసాలలో ఏ విధంగా ఉంటాయోనని ఆందోళన చెందుతున్నారు.నూతన ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇప్పటి వరకు అందలేదు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టమోటా ధరలను పెంచి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతాయని,అటువంటి అన్నదాతలు కష్టాలు పడితే దేశ అభివృద్ధికి మంచి సంకేతం కాదన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులకు పెట్టుబడి సాయం మరింత పెంచి సకాలంలో అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డివిజన్ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నో వర్క్... సంతకం పెట్టు... జీతం పట్టు...

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడ కూర్చున్నా పుష్టిగా అన్ని వంటలు మన వద్దకే వస్తాయనే సామెత లాగా రాజకీయ నాయకులు మనవాళ్ళు అయితే మీరు పని చేసిన పని చేయకపోయినా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎలా అవకతవకలకు పాల్పడవచ్చో, ఎలా తమవారికి దోచిపెట్టవచ్చో రాజంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు, వారి విధులు, వారు తీసుకుంటున్న జీతాలు, పనిచేస్తున్న ఉద్యోగం గురించి ఆరా తీస్తే అసలు ప్రజల సొమ్ము అంటే పాలకులకు, అధికారులకు ఎంత నిర్లక్ష్యం స్పష్టంగా అర్థం అవుతుంది. అసలు రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే ఉద్యోగుల కంటే రికార్డుల్లో మాత్రమే కనిపించే ఉద్యోగులు భారీగా ఉన్నారనీ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ కింద పనిచేసే మొత్తం ఉద్యోగుల్లో 20 శాతం మంది ఉద్యోగం చేయకుండానే జీతాలు తీసుకుంటున్నారు., వీరంతా రాజకీయ నాయకుల ఇళ్లల్లోనూ లేదా ఇతర కార్యాలయాలలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ పనిచేసే వారే. కేవలం సంతకం పెట్టి జీతాలు తీసుకునే ఉద్యోగులే అధికంగా ఉన్నారని, ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేసే పన్నులతో ఏ పని పాట చేయని రాజకీయ నాయకుల అనుచరులకు కూర్చోబెట్టి జీతం ఇస్తున్న మున్సిపల్ అధికారుల తీరుపై రాజంపేట ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**జీతం మున్సిపాలిటీ.. సేవలు నాయకులకు..**

రాజంపేట మున్సిపాలిటీలో జీతం తీసుకుంటున్న కొంతమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు రాజకీయ నాయకులు అనుచరులో లేక వాళ్ళ ఇళ్లల్లో పనిచేసే వారో, లేకపోతే వారి వాహనాలకు డ్రైవర్లు గాను పనిచేస్తున్నారు కానీ మున్సిపాలిటీ పరిధిలో మాత్రం ఎటువంటి సేవలు నిర్వహించడం లేదని స్పష్టంగా అర్థమవుతుంది. అయితే గత ఐదేళ్లుగా ఈ తంతు కొనసాగుతున్న మున్సిపల్ పరిధిలో గతంలో పనిచేసిన కమిషనర్లు , నాయకులు కలిసి ప్రజాధనాన్ని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పేరుతో తమ వారికి ఎలా దోచి పెట్టారో, ఎలా దోచి పెట్టవచ్చో రాజంపేట మున్సిపాలిటీని ఆదర్శంగా తీసుకొని అవినీతిపరులు రెచ్చిపోయే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. అసలు పనులు చేయకుండా ఉద్యోగాలలో విధులు నిర్వహించకుండా సంవత్సరాల తరబడి మున్సిపల్ పరిధిలో అనేకమంది జీతాలు తీసుకుంటున్నారంటే మరి రాజంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై నిఘా యంతుందో ఇట్టే అర్థమవుతుంది.

**సంతకం పెట్టు... జీతం పట్టు...**

రాజంపేట మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల అనుచరులకు కొత్త ఆఫర్ అందించారు. అదేమిటంటే రాజకీయ నాయకుల అండదండలు ఉంటే చాలు ఔట్సోర్సింగ్లో ఉద్యోగాలు ఇస్తాం మీరు నెల నెల సంతకాలు పెట్టండి జీతాలు పట్టుకెళ్ళండి అని ఆఫర్ పెట్టి, ప్రజల సొమ్ము వీళ్ళు అబ్బడి సొత్తులా అడ్డదారిలో దోచిపెడుతున్నారనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మున్సిపాలిటీ పరిశుభ్రతకు గానీ, సమస్యలను పరిష్కరించడంలో కానీ ఎప్పుడూ చొరవ చూపని అధికారులు, నాయకులు తమ అనుచరులకు ఉద్యోగాలు ఇప్పించుకొని తమ ఇంట్లో పని చేయించుకుంటూ మున్సిపాలిటీ నుండి జీతాలు ఇప్పించడం చూస్తుంటే మరి ఇస్తున్నవారికైనా, తీసుకుంటున్న వారి కైనా కనీసం సిగ్గు ఉండాలని, అలా కాకుండా అభివృద్ధిని ఆదమరిచి, అవినీతిని ప్రోత్సహిస్తూ రాజంపేట మున్సిపాలిటీ చెత్త మున్సిపాలిటీగా తయారుచేసి, కనీసం చెత్త కూడా ఎత్తకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ, మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన అధికారులు నాయకుల మోచేతి నీళ్లు తాగుతూ వారి అనుచరులకు ఉద్యోగాలు ఇచ్చి వారు పని చేయకుండానే జీతాలు ఇస్తున్నారు అంటే మరి చదువుకున్న చదువుకు చేస్తున్న ఉద్యోగానికి కనీస గౌరవం కానీ, రాజ్యాంగ విలువలు కానీ ఈ అధికారులకు నాయకులకు లేవని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అభివృద్ధికి పనిచేస్తున్న ఉద్యోగులకు భరోసా ఇస్తూ పనిచేయనీ ఉద్యోగులను తొలగించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఒకటైనా రెండైనా మన పొలంలోనే!

**(మొదటి పేజీ తరువాయి)**ఏస్తే చెరుకుగడలు జెండా కర్రల్లా ఎదిగేవిరా! ఇదిగో మీ అందరికీ ఇదే చెబుతున్నా ఇప్పట్నుంచి ఒకటైనా సరే.. రెండైనా సరే.. మన పొలంలోనే, మన తోటలోనే ఎయ్యాల్సిందే! ఏదైనా తేడా వస్తే నేనేం చేస్తానో నాకే తెలీదు” మామగారు సినిమాలో పక్కోడి చేలో మల విసర్జన చేసినందుకు దాసరి నారాయణరావు పొలం పనులకు వచ్చే కూలీలకు ఇచ్చే గట్టి వార్నింగ్ ఇది. ఇలా గట్టి వార్నింగ్ ఇచ్చి ఔట్ సోర్సింగ్ వాళ్లను మున్సిపాలిటీ కోసం పని చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వైకాపా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి రాజీనామా చేయాలి


### మండల టిడిపి నాయకులు



**నందలూరు మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామా చేయాలని టిఎన్ఎస ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు మంగళవారం నందలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని రాజంపేట శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వ భూమిని అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంద న్నారు ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు గడిచిన ఐదు సంవత్సరాలలో వైకాపా నాయకులు ఇష్టసారంగా ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని వారందరి దగ్గర భూములు తీసుకుంటామన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు భూ అక్రమాలను వెలికి తీస్తే వారిపై వైకాపా నాయకులు బెదిరించడం తగదన్నారు ప్రభుత్వమని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కూడా బుకాయిస్తున్నారన్నారు మీరు ఎన్ని బెదిరింపులు చేసిన ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా భయపడరు అన్నారు మీరు చేసిన అవినీతిని బయటపెట్టి తీరుతామని హెచ్చరించారు రాజంపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేసిన భూ అక్రమాలపై వివరిస్తామన్నారు ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జ్యోతి శివ నాగిరెడ్డిపల్లి పాటూరు టిడిపి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, ముమ్మడిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు విశ్వసనీయ సేవలందిస్తున్న టారో టెక్స్మో



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రైతులు మెచ్చే సేవలందిస్తూ ఎన్నో ఏళ్లుగా వారికి విశ్వసనీయమైన నేస్తంగా టెక్స్ మో కంపెనీ నిలిచిందని ఆ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల కొండా పంక్షన్ హాల్ నందు మండలంలోని బోరు,బావి మోటర్ల టెక్నీషియన్లు,మెకానిక్ లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టారో టెక్స్ మో కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రాజేష్,సీనియర్ సేల్స్ మేనేజర్ రాజేష్,సీనియర్ సర్వీసెస్ ఇంజనీర్ సూర్యప్రకాష్ టారో టెక్స్ మో కంపెనీ అందిస్తున్న పలు రకాల,బోరు,బావి మోటార్లు,వాటి పనితీరు,కంపెనీ అందిస్తున్న వారెంటీ సేవలు,తంబళ్లపల్లె ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే మోటార్లపై విస్తృతంగా వివరించి అవగాహన కల్పించారు.నియోజకవర్గంలో కొందరికి టారో కంపెనీ డీలర్ షిప్ ఇచ్చామని,గతంలో లాగా వారికి సహకారం అందించాలని కోరారు.అనంతరం ఈ ప్రాంత రైతుల మోటర్ల వినియోగం,కంపెనీ ద్వారా అందించాల్సిన సేవలను మెకానిక్ లు కంపెనీ ప్రతినిధులకు వివరించారు.ఇందులో భాగంగా పలువురు మెకానిక్,రైతులను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు,హార్డ్వేర్ షాప్ యజమానులు ధర్మ,జైహింద్ బి గ్రేడ్ ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడు సత్తిరెడ్డి, కమిటీ సభ్యులు తుపాకుల క్రాంతి, బోర్వెల్ మెకానిక్ లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### – వాహన మిత్ర ద్వారా రూ.15 వేలు ఇవ్వాలి – ఏఐటీయూసీ నాయకుల డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్స్ ఇతర మోటార్ కార్మికులకు ప్రభుత్వం వాహన మిత్ర ద్వారా వెంటనే రూ.15 వేలు ఇవ్వాలని జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం ఆర్ఆర్ స్ట్రీట్ ఆటోస్టాండు వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తే ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని భారీగా జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21 మరియు 31ని రద్దు చేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.అంతేకాకుండా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని డీజిల్ పెట్రోల్ తగ్గిస్తామని చెప్పారని ఇప్పటికి 9 నెలలు సమయం అవుతున్న ఎన్నికల హామీలు నెరవేర్చలేదని మధు అన్నారు. ప్రవేట్ ఫైనాన్సర్లు చేస్తున్న అధికి వడ్డీలు వడ్డీలు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ,పంచాయతీలలో ఆటో లు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, మస్తాన్,గంగులప్ప,మహబూబ్ బాషా,మస్తాన్ ఖాన్,జుబేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండల పరిధిలోని శెట్టిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఏఐటీయూసీ ఆశా యూనియన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశానికి ఏఐటి యుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాద రాజు గంగాధర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిశీలించాలని కోరడమైనది, ఆశాల పెండింగ్ అలవెన్సులు తక్షణం చెల్లించాలి, ఆశాల కనీస వేతనం 26వేలుఇవ్వాలి మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు ఇవ్వవలసిన టిబి ,లెప్రసి, టూబెక్టమీ, కరోనా ఇతర అలవెన్స్ లు తక్షణం చెల్లించాలని ఏఐటీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. గంగాధర్ డిమాండ్ చేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు లెప్రసీసర్వే, టూబెట్టమి, టీబీ, ఇతర అనేక రకాల సర్వేలకు ఇవ్వవలసిన అలవెన్స్ లను ఇవ్వలేదని అన్నారు. 2019లో 10వేల రూపాయలు వేతనం ఇస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్ని అలవెన్సపదివేలలోనే ఇస్తున్నట్లు అధికారులు తెలియజేయడం జరుగుతుందని ఇది సరైన విధానం కాదని అన్నారు. గత ప్రభుత్వం కూడా 3000 వేతనంతో పాటు 5600 అలవెన్స్ ఇచ్చేవారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆశాలకు అలవెన్సు ఇవ్వకుండా ఆశాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఆశాల అలవెన్స్ మొత్తాలు ఇవ్వాలని రాష్ట్రస్థాయి అధికారు లకు వినతి పత్రాలు ఇవ్వగా వారు ఆశాల అలవెన్స్ లను ఎప్పటి కప్పుడు విడుదల చేశామని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఆశాలకు అలవెన్స్ విధానం రద్దు చేసినట్లు ఉత్తర్వులు ఉన్నాయా అని ప్రశ్నించారు. విపరీతమైన పని ఒత్తిడి పెరిగినదని అధికారుల ఒత్తిడి పెరిగిందని ప్రతి పని ఆశాలతో చేయిస్తున్నారని సంబ ంధంలేనిపనులు కూడా అధికారుల ఒత్తిడితో చేస్తున్నారు అని దీనివలన మానసిక ఒత్తిడికి గురై దీర్ఘకాలిక రోగాలతోమరణిస్తున్నారనిఅన్నారు. మరణించిన ఆశా కార్యకర్తలకు మట్టి ఖర్చులకు గాను25వేలరూపాయలు ఇవ్వాలని, మెడికల్ ఉద్యోగులుగాగుర్తించిపర్మినెంట్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా 26వేలు వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంచాలని, ఏఎన్ఎం లుగాపదోన్నతి కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏదైనా కారణంతో ఆశాలు చనిపోయిన ఎడల చనిపోయిన ఆశాలకు 10 లక్షల ప్రమాద బీమా మొత్తం చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనిడిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో కామ్రేడ్ రాజమ్మ కామ్రేడ్ కుమారి ఆశా వర్కర్లు అందరూ హాజరు కావడం జరిగింది.



# దేవాదాయ శాఖ ఆలయాల అర్చకలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆలయాలలో విధులు నిర్వహిస్తున్న అర్చకులను ప్రభుత్వ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ సలహాదారు బండాత్మకూరు సుదర్శన్ శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖకు ఏటా కోట్లాది రూపాయలు ఆదాయం ఆలయాల అర్చకుల వలన వస్తున్నట్లు ఆయన అన్నారు. దేవాలయ శాఖలో అర్చకులు తప్ప ఇతర విధులు నిర్వహించే వారందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా జీతాలు పొందుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఏళ్ల తరబడి దేవాదాయ శాఖ అర్చకులకు అరా కొర వేతనాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆలయాల అర్చకలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇవ్వాలని సుదర్శన్ శర్మ డిమాండ్ చేశారు.

# విద్యార్థినులకు సెమినార్ తరగతులు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవా న్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉమెన్ పోలీసులకు, మహిళా పోలీసులకు కళాశాల విద్యార్థినిలకు పోలీసు అధికారులు సెమినార్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో, ఉమెన్ పోలీసులకు, మహిళా పోలీసులకు కళాశాల విద్యార్థినిలకు, అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 5 టాపిక్ లపై సెమినార్ నిర్వహించారు. అందులో వారికి నచ్చిన టాపిక్ ను ఎంపిక చేసుకొని ఎంతో ఉత్సాహంగా సెమినార్ లో పాల్గోన్నారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి మా ట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముం దుండాలని, సెమినార్ లో పాల్గొన్న మహిళలను ఎంపిక చేసి, మహిళలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను, మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం రోజున అందజేయడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య వస్తే పోలీసులను ఆశ్రయించాలని, మహిళల భద్రత, రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. మహిళలు తమ హక్కుల గురించి తెలుసుకొని, వాటిని వినియోగించుకోవాలి. మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి పోలీసులు అన్ని చర్యలు తీసుకు ంటు న్నారు. మహిళలు ధైర్యంగా ఉండాలి, ఎలాంటి సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాల న్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది.మహిళలు చదువుకొని, ఆర్థికంగా స్వతం త్రంగా ఉండాలి. మహిళలు సమాజంలో అన్ని రంగా ల్లోనూ రాణించాలి. మహిళలు తమ పిల్లలకు మంచి విద్యను అందించాలి. మహిళలు తమ పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి. మహిళల భద్రతకు పోలీసుల సహాయం కొరకు, డయల్ 100 లేదా 112 కు ఫోన్ చేయలన్నారు.మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 కి కాల్ చేయవచ్చును. లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో కూడా సంప్రదించాలన్నారు.మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఈనెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళా భద్రతలో అన్నమయ్య జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ .విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ఎప్పుడూ ముందుటారని పోలీస్ శాఖలో కూడా లింగ వివక్ష పాల్పడకుండా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. మొత్తం 30 మంది విద్యార్థినీలు పై అంశాలపై వారి యొక్క ఉపన్యాసం చేశారు, మిగతా విద్యార్థినీలు చాలా ఆసక్తిగా విన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి విషయంలోనూ చర్చించడం వల్ల లింగ వివక్ష లాంటి మహిళా వ్యతిరేక చర్యలు రూపు మాపడానికి ఇలాంటి ఉపన్యాసాలు, కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతా యని, కార్యక్రమానికి వచ్చిన ప్రొఫెసర్లు మేధావులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ రవిశంకర్ రెడ్డి, రాయచోటి పట్టణ ఎస్ఐ బి. శ్రీనివాస్ నాయక్, శ్రీ సాయి కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల బృందం, ప్రొఫెసర్లు, మేధావులు, ఉమెన్ పోలీసులు, మహిళా పోలీసులు విద్యార్థినీలు పాల్గొన్నారు.



# చౌక దుకాణం డీలర్‌ల మజాకా..!

- మండలంలో వారు చెప్పిందే వేదం
- చౌక దుకాణం డీలర్‌ల ఇస్తా రాజ్యం
- అన్ని చోట్ల ఎండియు వాహనాలు ఉన్న అరవపల్లి లేదు
- రెవెన్యూ అధికారులు మాముల మత్తులో మునిగి పోయారు
- ప్రజా ప్రయోజలపై దృష్టి సాధించదంలో విఫలం




**నందలూరు మేజర్ న్యూస్:**నందలూరు మండలం లో గత ప్రభుత్వం చౌక దుకాణం నుండి రేషన్ ను ప్రజలు ఇంటివద్దకే అందించేలా మొబైల్ డెలివరి యూనిట్ (ఎం. డి. యు) పేరుతో ప్రారంభించింది. అది ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన పాత పథకాన్ని చాలా మంది ప్రజలు కోరారని అమలు చేయడం జరుగుతుంది. అక్కడ వరకు బాగా ఉంది మండలం లో చౌక దుకాణం డీలర్ రెవిన్యూ అధికారులతో కుమ్మకు అయ్యారు అని స్థానిక ప్రజలు ఆరోపణలు కురిపిస్తున్నారు. మండలంలో ఉన్న 6 ఎండియు. వాహనాలు ఉండగా అరవపల్లి లో ఈ పథకాన్ని నీరు కారుస్తున్నారు అని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలో ఉన్న అన్ని వాహనాలు సరఫరా చేస్తూ ఉంటే మా గ్రామానికి ఎందుకు బియ్యం ఇంటి వద్దకు చేయలేకున్నారు అర్థం కాని పరిస్థితి ఇక్కడ ఉన్న డీలర్ తమ ఇష్టారాజ్యంగా పంపిణీ చేస్తున్న రెవెన్యూ అధికారుల ఏనాడు వచ్చి తనిఖీ లు చేసినట్లు దాఖలాలు లేవని వారు ఆరోపిస్తున్నారు. డీలర్ ఇస్తా రాజ్యంగా వారికి నచ్చినప్పుడు మాత్రమే బియ్యం సరఫరా చేస్తారు. దీనిపై డీలర్ ను ప్రశ్నిస్తే దానికి నువ్వు ఎవరు అధికారులే నన్ను అడగరు అని ఎదురు ప్రశ్న వేయడంచూస్తూఉంటేఆడీలర్ఎంత మామూ లు అధికారులకు ఇస్తుందో అని సామా న్యులు అంటున్నారు. గత రెండు నెలలుగా ఈ చౌక దుకాణం నుండి సరఫరా చేయడం లేదు ప్రజా ప్రయోజనాలు పై మండల అధికారులకు అవసరం లేదు . మిగిలిన అన్ని షాప్‌లో సరఫరా చేయడం జరుగు తుంది, ఇది స్థానిక రెవిన్యూ అధికారులకు తెలియదా..? లేక ఈ రేషన్ షాప్ తో ఏవైనా బేరం కుదుర్చుకుని ఉన్నారో..? వేచి చూడాలి అధికారులు ప్రజా సమస్యలు పై ఎలా స్పందిస్తారో..? లేక మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటారో..?

# మిట్స్ కళాశాలలో ఏ.ఐ అండ్ ఎం.ఎల్ ప్రోడక్ట్ డెవలప్‌మెంటుపై వర్క్ షాప్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లెసమీపంలోనిమదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కలశాల) నందు మంగళవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫి షల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు మూడురోజుల వర్క్‌షాప్ ను ఏ.ఐ అండ్ ఏం.ఎల్ ప్రోడక్ట్ డెవలప్ మెంటుపై వర్క్షాప్ నిర్వహిం చారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సురేష్ కన్నయన్, ఫౌండర్ అండ్ డైరెక్టర్ ,మెన్మోళి టెక్నాలజీస్, తిరిచీ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏఐ మరియు ఏం.ఎల్ మధ్య తేడాలు,డేటా సైన్స్ పరిచయం,మోడల్స్ ట్రైనింగ్‌ప్రాసెస్‌పైథానులోఅవసర మైన ప్యాకేజీలఉపయోగంపై విద్యార్థులు అవగా హన పెంచు కోవాల న్నారు.డేటా సేకరణ, ప్రాసెసింగ్ ఎక్సప్లోరింగ్ డేటా అనలిటిక్స్ (ఈడీఏ) ద్వారా విద్యార్థులతో చిన్నప్రాజెక్టుల ను చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్ పద్మ,కో–ఆర్డినేటర్ శాయిూజ్ అహమ్మద్ తదితరులు పాల్గొనారు.

# జిల్లాలో వైకాపా యువజన విభాగాన్ని బలోపేతం చేయండి

– శివప్రసాద్ రెడ్డికి నిస్సార్ అహమ్మద్ సూచన

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి సమ న్వయకర్త నిస్సార్ అహ్మదును అన్నమయ్య జిల్లా వైఎస్‌ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులుశివప్రసాద్‌రెడ్డిమర్యాదపూ ర్వకం గా కలిశారు.మంగళవారం స్థానిక వైఎస్ ఆర్సిపికార్యాలయంలోఏర్పాటుచేసిన కార్యక్ర మంలో నిస్సార్ అహమ్మదుకు పుష్ప గుచ్చం అందజేసిశాలువాతో సన్మానిం చారు. అలాగే మదనపల్లికి వచ్చిన యువ జన విభాగం అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డికి సాదరంగా ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగావారునియోజకవర్గంలో యువ జన విభాగం సంబంధించి పలు అంశాలను చర్చించారు.రాష్ట్ర జిల్లా యూత్ కమిటీ నియోజకవర్గంలోయువజనవిభాగం బలోపే తం చేయడంతోపాటు పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.యువతనుపార్టీ వైపు ఆకట్టుకొనే విధంగా ప్రత్యేక కార్యాచరణతో త్వరలోనే క్షేత్రస్థాయినుంచి కార్యక్రమాలను చేపట్టే విదంగాకృషి చేయడం జరుగుతుందని పేర్కొ న్నారు.కార్యక్రమంలోఅనంత మునిశేఖర్, కో–ఆప్షన్ సభ్యురాలు శారదా రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,కొత్తిండ్లు హబీబ్ పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకే నామినేటెడ్ పదవులు

– తెలుగుదేశంపార్టీ నాయకుల తీర్మానం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.కొత్తకోట మండలంలో నామినేటెడ్ పదవులను గత 5 సంవత్సరాలు కష్టపడ్డ నాయకులు,ఇబ్బందులను ఎదుర్కొన్న కార్యకర్తలకే ఇవ్వాలని మండల నాయకుల తీర్మానించారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ జోన్ 4 పరిశీలకులు దీపక్ రెడ్డితో సంప్రదించిన శంకర్ యాదవ్ 5 సంవత్సరాలు కష్టపడ్డ నాయకులు,కార్యకర్తలకు నామినేటెడ్ పదవులను ఇవ్వాలని కోరారని,మండల నాయకులు కూడా ఇదే తీర్మానం చేశారని తెలిపారు.ఈ విన్నపాలను జోన్ 4 పరిశీలకులు దీపక్ రెడ్డికి నివేదించినట్లు తెలిపారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేసి తెలుగుశంపార్టీని మరింత పటిష్టంగా చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాయణ స్వామి రెడ్డి,పోల్ కో–ఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు,టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ,క్లస్టర్ ఇన్చార్జి కనకంటి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్,మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్,మాజీ ఉప సర్పంచ్ సమివుల్లా రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,తెలుగు యువత రాజా చాకన,ఎస్సీ సెల్ సురేంద్ర,కురవ ప్రకాష్,రంజిత్ కుమార్,బీరంగి ఆనంద,శిల్పా అంజి,మగ్గాల శ్రీనాథ్ నాయుడు,కాశిపల్లి నరసిం హులు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– బిఓబి అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఒత్తిడిని అధిగమించి విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి,ప్రముఖ మోటివేషన్ స్పెషలిస్ట్,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,నందినిలు పేర్కొన్నారు.మంగళవారం పట్టణం లోని బూన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మోటివేషన్ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఓబీ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,నందినిలు హాజరుకాగా పాఠశాల కరస్పాండెంట్ సి.శంకర్,ప్రధానో పాధ్యాయు రాలు రమాదేవిలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోటిరెడ్డి, రామ్మూర్తిలు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు.అదేవిధంగా ఆత్మస్థైర్యం, స్వేచ్ఛగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఓర్పు, సహనం, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు.ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.అనంతరం కరస్పాం డెంట్ శంకర్ మాట్లాడుతూపరీక్షల సమయంలో తమ విద్యార్థులకు ప్రేరణ కలిగించే ప్రసంగాలతోస్ఫూర్తి నింపిన కోటిరెడ్డి,రామ్మూర్తిలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.వారి ప్రసంగాలను స్ఫూర్తిగా చేసుకుని విద్యార్థులుపరీక్షలకుసిద్ధంకావాలని స్పష్టం చేశారు.ఈకార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఎంపీడీవో పణిరాజకుమారి




**సిద్ధవటం మేజర్న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంద ర్భంగా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రమైన సిద్దవ టం గ్రామ సచివాలయ పరిధిలో సిద్ధవటం 1 అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళకు అవగాహన సదస్సు నిర్వహించి తీసు కోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి మాట్లాడుతూ మహిళలకు గౌరవించాలని బాల్య వివాహాలను అరికట్టాలని మహిళలు అన్ని రంగాలలో నైపుణ్యత సాధించే విధంగా కృషిచేసి వారికి తోడ్పడాలని స్త్రీ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కోవడం శుభపరిమాలమని మహిళలపై లైంగిక దాడులు అరికట్టే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారుఈకార్యక్రమంలోఅంగన్వాడి సూ పర్వైజర్ వెంకటలక్ష్మి, పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్లు, మౌలాలి, పద్మావతిఆరోగ్య కార్యకర్త శారద అంగన్వాడి సూపర్వైజర్,వరలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# 150 వర్కింగ్ మోడల్ ప్రాజెక్ట్సతో అలరించిన విద్యార్థుల సైన్స్ ఫెయిర్





**సిద్ధవటం మేజర్న్యూస్ :** 150 వర్కింగ్ మోడల్ ప్రాజెక్ట్సతో విద్యా ర్థుల సైన్స్ ఫెయిర్ చూపరులను అలరించింది. మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట బ్రాహ్మణ వీధిలోని శ్రీ సాయి హైస్కూల్ నందు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని హై స్కూల్ నందు అపుస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వి. రమణా రెడ్డి, ప్రైమరీ స్కూల్ నందు కడప శ్రీనివాస హాస్పిటల్ అధినేత బైన శ్రీనివాస రావు మంగళవారం ప్రారంభిం చారు. ఇందులో పాఠశాలలోని విద్యార్థులు దాదాపు 150 వర్కింగ్ మోడల్ప్రాజెక్ట్సతోఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రముఖంగా హైడ్రాలిక్ బ్రిడ్జి, డే నైట్ అమెరికా అండ్ ఇండియా వర్కింగ్ మోడల్, సీజన్స్, వాటర్ ప్యూరిఫికేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, బజర్ గేమ్, మైక్రోస్కోప్, కూలింగ్ సిస్టం, హార్ట్, బ్లడ్ సర్కులేషన్, అడవులను నరక డం వల్ల వచ్చే నష్టాలు, సోలార్ సిస్టం, యూజెస్ ఆఫ్ నట్స్ లాంటి అనేక రకాల ప్రాజెక్టులతో చూపరులను అలరించారు. అలాగే పాఠ శాల కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరు పుకుంటామన్నారు. రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28వ తేది అన్నారు. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. భారత్ గడ్డపైనే చదువుకుని,తలమానికమ్మైనపరిశోధనలుజరిపిసైన్స్లోదేశ శక్తిసామ ర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్ అని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కడప జిల్లా కోర్ట్ ప్రభుత్వ న్యాయవాది శివశంకర్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, ఏఐటియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, మునిశేఖర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రేవతి దేవి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీ నలంద విద్యార్థులు





**సిద్దవటం మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ నలంద పాఠశాల నుండి ఐఐటీ -జేఈఈ/ నీట్ ఫలితాలలో జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ పోటీ పరీక్షలకు అనుగుణంగా గత 9 సంవత్సరాల నుండి పాఠశాల స్థాయి నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు కూడా సాధించారని గుర్తు చేశారు. అలాగే ఈ విద్యా సంవత్సరం ఆల్ ఇండియా మ్యాథ మెటిక్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ వారు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించే పోటీలలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు 8వ తరగతికి చెందిన ఎస్. తేజశ్రీ జోన్ స్థాయి 8వ ర్యాంకు సాధించగా 5వ తరగతికి చెందిన పి. ప్రవీణ స్టేట్ 3వ ర్యాంకులు సాధించారన్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఈనెల 9వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో జరిగే కార్యక్రమంలో పాల్గొని బహు మతులు అందుకుంట్నున్నారు. ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయాలు సాధించడంలో తమ పాఠశాల ఉపాధ్యా యుల కృషి , విద్యార్థుల పట్టుదల, తల్లిదం డ్రుల సహకారంతోనే సాధ్యమయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు శివ, వైశాలి, లక్ష్మీనారా యణమ్మ, ప్రమీల తదితర ఉపాధ్యాయులు విద్యార్థినీ లను అభినందించారు.

# పక్కా ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

– హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి



**కలికిరి మేజర్న్యూస్ :** పక్కా ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి లబ్ధిదారులను కోరారు. మంగళవారం కలికిరి మండలపంచా యతీలో హౌసింగ్ఏఈ విస్తృతంగా పర్య టించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన హౌసింగ్ లబ్ధిదారులను కలసి వారు ఏ స్టేజి లో పక్కా ఇల్లు కట్టుకుంటున్నారు, తదుపరి స్టేజిలు ఎందుకు కట్టుకోలేకపో తున్నా రని,వారిని విచారించి, కారణాలు కనుక్కొని తరువాత స్టేజి కట్టుకునే విధంగా ప్రోత్సహించారు. అలాగే లబ్ధిదారులకు ప్రస్తుత ప్రభుత్వం వారు బీసీ, ఎస్టీ, ఎస్సి కులాలకు చెందిన వారికి 50 వేల రూపా యలు అదనంగా ఇస్తున్నారనే విషయాన్ని కూడా ప్రతి లబ్ధిదారులకు తెలియజేశారు. మరియు వారికి తదుపరి స్టేజి కట్టు కోవడానికి ఏదైనా డబ్బులు పరంగా ఇబ్బంది ఉంటే సంఘమిత్రాలు, వారి గ్రూప్ లీడర్లతో మరియు సీసీ, ఏపీఎం వారితో మాట్లాడి లోన్లు ఇప్పించి తదుపరి స్టేజ్ లు కట్టు కోవడానికి ఆర్థిక పరంగా చేయూతనివ్వ డానికి సహాయం చేస్తామన్నారు. ఇందు లో భాగంగా కలికిరి 4 సచివాలయం పరిధిలో గల సంతగేట్ వీధి, చిన్న మాలపల్లి మరియు రెడ్డివారిపల్లిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జి డి వెంకటేష్, ప్రసాద్, స్వర్ణకుమారి, సల్మా భాను, దస్తగిరి పాల్గొన్నారు.

# రంజాన్ ఉపవాస భక్తులకు పుష్టికరమైన ఆహారాన్ని ఇస్తున్న షేక్ షఫీ ఉల్లాసాహెబ్



**పీలేరు మేజర్ న్యూస్ :** ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసంలోపండుగను పురస్కరిం చుకొని పీలేరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రా మికవేత్త అన్నదాత షేక్ షఫీ ఉల్లా అక్సా మసీదుకు వచ్చే ఉపవాస భక్తులకు తెల్లవారు జామున , సహారి సాయంత్రం ఇఫ్తార్కు పుష్టికరమైన ఆహారాన్ని ఇస్తు న్నారు. ఈయన గత 15 సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు సహ కరిస్తున్నారు. తెల్లవారుజామున మూడు గంటలకే భోజనాలు తయారు చేస్తారు. సాయంత్రం ఐదు గంటలకే భోజనాలు తయారుచేసి సరఫరా చేస్తున్నారు. ఉదయం సుమారు 300 మందికి ఉపవాస భక్తులకు, సాయం త్రం సుమారు 300 మంది భక్తులకు ఆహారాన్ని అందిస్తు న్నారు. ఈ సంద ర్భంగా షేక్ షఫీ ఉల్లాసాహెబ్ మాట్లాడుతూ నిరుపేద భక్తులు రంజాన్ సమ యంలో తమ తమ ఇండ్లలో వంటలు చేసుకుని తినే స్తోమత చాలామందికి లేదని అలాంటి వారికి రోజు నమాజ్ ను ప్రోత్సహించుటకు వారికి తమ వంతు సహాయం చేస్తున్నారని ముస్లిం షరియత్ మేరకు తాను సంపాదించిన సంపదలో 30 శాతం భక్తులకు దానధర్మం చేయమని ఉన్నది. ఈ షరియత్ మేరకు రంజాన్ పండుగ 30 రోజులు వరకు ఉదయం సాయంత్రం వారికి సహాయం అంది స్తున్నానని షఫీ ఉల్లా తెలిపారు.

## నాటుసారా రహిత గ్రామాలే లక్ష్యంగా ముందుకు సాగుదాం

– ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సారా రహిత గ్రామాలే లక్ష్యంగా నవశకానికి నాంది పలుకుదామని ఎక్సైజ్ అసిస్టెంట్ కమి షనర్ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె మండ లం, కోటకొండ తండాలో మంగళవారం సాయంత్రం నవోదయం గ్రామసభ ములకళ చెరువు ఎక్సైజ్ సీఐ మాధవి ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెన్ డెంట్ జోగేంద్ర మాట్లాడుతూ సారారహిత గ్రామాలే లక్ష్యంగా పనిచేసి నవశకానికి నాంది పలుకుదామని కోటకొండ తాండ గ్రామప్రజలతో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ జోగేంద్ర,తంబళ్లపల్లె తహాశీల్దార్‌హరికుమార్,ఏవోథామస్ రాజా, సర్పంచ్ శంకర్ నాయక్, మండల స్థాయి అధికారులు,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో వలసలు వెళ్లకుండా పనులు కల్పించాలి

డ్వామా పిడి వెంకటరత్నం



**రామాపురం మేజర్ న్యూస్:** వేసవి సీజన్లో గ్రామాలలో వలసలు వెళ్లకుండా ఉపాధిపనులు కల్పించాలని డ్వామా పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు మండలం లోని రాచపల్లి నల్లగుట్టపల్లి పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయనపరిశీలించారు ఈ సందర్భంగా కూలీలతో మమేకమై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి కూలీలకు 150 రోజులు పని దినాలు కల్పించిందని పనుల కోసం గ్రామాలు వదిలి ఎక్కడికి పోవాల్సిన పనిలేదని మీ గ్రామంలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంద్వారా పనులు కల్పిపిస్తారని తెలియజేశారు. కూలి గిట్టుబాటు అయ్యేవిధంగా పనులు కల్పించాలని మండల ఉపాధి అధికారులకు ఆయన సూచించారు కూలీలహాజరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఆయన వెంట ఉపాధి హామీ ఏపీవో పెంచలయ్య ఈసీ శివయ్య టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలు పాల్గొన్నారు

## టి బంకు యజమాని ఆకస్మిక మృతి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు సమీపంలో ఉన్న టి బంకు యజమాని గడ్డి మందు తాగి ఆసుపత్రి పాలైనట్టు పలువురు స్థానికులు తెలిపారు. అయితే సోమవారం ఉదయమున కొన్ని మనస్పర్ధలు, అప్పుల వారి వేధింపులతో దగ్గరున్న గడ్డి మందును త్రాగినట్లు టి బంకులో ఉన్న కొంతమంది విలేకరులకు తెలిపారు. అయితే ఈ మందు ఎందుకు తాగారో అర్థం కాని స్థితిలో స్థానికులు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ కొంత నగదును వేరే వారి వద్ద నుండి తీసి ఇతరులకు ఇచ్చిన సందర్భంలో వారు తిరిగి ఇవ్వకపోవడంతో మనస్తావం చెంది గడ్డి మందులు తాగినట్టు స్థానికులు తెలిపారు. అయితే మందు తాగిన విషయాన్ని స్థానికులు చూసి హుటాహుటి తిరుపతిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి చేర్పించగా అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## నూతన ఎమ్మెల్సీలను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కె కె చౌదరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో విజయఢంకా మోగించిన టిడిపి క్రిష్ణా, గుంటూరు జిల్లాల ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు “ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరాబత్తుల రాజశేఖర్‌ర్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సానే శేఖర్‌అన్నారు. ఆయన మంగళవారం పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సమావేశం సందర్భంగా మహిళా ఆరోగ్య కార్య కర్తలుకు, ఆశా కార్యకర్తలకు, ఎం ఎల్ హెచ్ పి లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వైద్యాధి కారి మాట్లాడుతూ శేఖర్ మాట్లాడుతూ బాలికలకు 21 మగవారికి 25 ఏళ్లు వివాహం చేయాలని అంతకంటే తక్కువ వయసులో వివాహం చేయడం నేరం అనిఅన్నారు.తక్కువ వయసులో వివాహం చేయడం శారీరకంగా కూడా అనేక అనర్థాలకు తీస్తుందన్నారు. ఆడపిల్లలను మొదటచదివించడంద్వారావారి జీవితానికి భద్రత ఏర్పడు తుందన్నారు. అలాగే గర్భవతులనుతొందరగానమోదు చేయాలని తద్వారా వారికి రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం అందించవచ్చు అన్నారు.రక్తహీనతవల్లతల్లిబిడ్డ మరణాలు సంభవించేఅవకాశం ఉందని ముందుగా నమోదు చేయడం వల్ల ఈ రక్తహీనత గుర్తించి వాటికి చికిత్స అందించడం ద్వారాఆరోగ్యకరమైన బిడ్డను పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మనోజ్ చంద్ర పీహెచ్ఎన్ ఆరోహరమ్మ, సిహెచ్ఓ రాజా, సూపర్వైజర్లు కుమారి, మహేష్, పురుష ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు










# ప్లాస్టిక్ కవర్లను నియంత్రించాలి

– అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పూల భాస్కర్



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట,మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల నియంత్రించాల్సినటువంటి బాధ్యత మున్సిపల్ కమిషనర్ పై సంబంధిత అధికారులపై ఎంతైనా ఉందని రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పూల భాస్కర్ అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెూటల్లో ప్రతి తినుబండారాలలో వేడివేడిగా ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లలో ఉపయోగించడం వలన ఎంతో ప్రమాదకరమని ఆయన తెలిపారు. ఇలా చేయకూడదని ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేస్తున్న ఏమాత్రం లెక్కచేయకుండా చిన్నపాటి హెూటల్ నుంచి పెద్ద పాటీ హెూటల్లో , టీ అంగళ్లో కూడా కవర్లు వాడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించుకుని అవి చెత్తలో పడేస్తున్నారని వాటిని గోవులు ఇతర జంతువులు తిని వివిధ రోగాలు వైరస్ల బారిన పడి చనిపోతున్నటువంటి పరిణామాలు చూస్తున్నాం అన్నారు.పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులు పై ఉందని వెంటనే ప్రతి ఒక్క మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి షాపులపై నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు పాత ప్లాస్టిక్ కవర్లతో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## బాలుపల్లి అటవీ శాఖకు వన్యప్రాణుల దినోత్సవం వర్తించదా?

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని బాలుపల్లి అటవీశాఖ అధికారులకు వన్య ప్రాణుల దినోత్సవ కార్యక్రమం వర్తించదా అని రైల్వే కోడూరు మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు మండలంలో బాలుపల్లి అటవీశాఖ అధికారులకు ఉలుకు పలుకులేక పోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ముఖ్యంగా ఈ కార్యాలయంలో సంబంధిత అటవీ శాఖ అధికారి విధులు నిర్వహిస్తున్నారా లేదా ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ మధ్యకాలంలో ఉర్లగడ్డ పోడు అటవీ శాఖ ప్రాంతంలో ఏనుగుల దాడిలో చనిపోయిన ముగ్గురు బాధితులు కూడా వీరి పరిధిలోకి వస్తుందని స్థానికులు కొంతమంది చర్చించుకుంటున్నారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక మహిళ ఉద్యోగి 11 గంటలకు రావాల్సిన డ్యూటీకి రెండు గంటలు లేదా ఒంటిగంట మధ్యలో రావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నదని పలువురు రైతులు కూడా ఈ మహిళా ఉద్యోగిపై విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు మండలంలో బాలుపల్లి అటవీశాఖ నిర్లక్ష్యానికి ఎన్నో కారణాలు ఉండినా ప్రభుత్వ చేపట్టిన పలు కార్యక్రమాలు నిర్వహించకపోవడం అత్యంత దారుణమని మండలంలో చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత డీఎఫ్ఓ జిల్లా అధికారులు చొరవ చూపి నిద్ర మత్తులో ఉన్న బాలుపల్లి శాఖ అధికారులను నిద్ర లేపాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకుడు రమణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఎఐటియుసి ఆటో యూనియన్‌రాష్ట్ర సమితి నిర్ణయంలో భాగంగా ఆటో డ్రైవర్లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధరాజు గంగాధర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఆటో కార్మికుల కనీస సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు,రాష్ట్రంలో ఆటో ట్రాన్స్ పోర్ట్ కార్మికుల పెద్ద మొత్తంలో జరిమానాలు విదించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 21ని తక్షణమే రద్దు చేయాలని,ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి కార్మికుడికి వాహన మిత్రను అమలు చేయాలని ,ఆటో వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని,పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలను కేటాయించాలనిఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుంటేఅన్నమయ్య జిల్లా ఆటో యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు బస్టాండ్ దగ్గర ఉన్న ఆటో కార్మికులందరూ హాజరు కావడం జరిగింది.

# ఆనాడు రాముడికి ఆంజనేయుడు నేడు ఈ ఆంజనేయుడుకు రామచంద్రుడు

రాజుగుంట క్రాస్ రోడ్డులో ప్రజలకు ప్రతినిత్యం దర్శనమిస్తున్న అభయాంజనేయ స్వామి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజుగుంట గ్రామ క్రాస్ రోడ్డు వద్ద వెలిసిన అభయ ఆంజనేయ స్వామి భక్తులకు కోరికలు తీర్చే ఈ లవెలుపు దేవుడిగా కీర్తించబడుతున్నాడు నిత్యం భక్తులకు ప్రయాణికులకు నీటిని అందు బాటులో ఉంచుతూ ఆంజనేయుడుకు రామచంద్రయ్య సేవలు చేస్తున్నాడు ఆహ్లా దాకరమైన వాతావరణంలో సువిశాలమైన విస్తీర్ణంలోకొంగు బంగారమై ప్రతినిత్యం పూజలు అందుకుంటూ ప్రజలకు దర్శనమి స్తుంటాడు వివరాలలోకి వెళ్తే గత కొన్ని సంవత్సరాలకు పూర్వం ఇది ఒక అడవి ప్రాంతం లాగా ఉండేది ఆనాడు ఆ ప్రదేశాన్ని భక్తికేంద్రంగా ఎంచుకున్న కొంతమంది వ్యక్తులకు ఇక్కడ ప్రాంత ప్రజలు రుణపడి ఉండాలిఆనాటినుండి అక్కడ ఆంజనేయుడికి నిత్యం పూజలు చేస్తూ నేటి వరకు కూడా స్వామి దేవాలయ నిర్మాణానికిఅహర్నిశల కష్టపడుతూ బ్రహ్మచారి ఐ జీవితాన్ని త్యాగం చేసిన రామచంద్రయ్య ఎందరికో ఆదర్శప్రా యుడు ఆర్టీసీ బస్సులను నిత్యం ఆ ప్రాం తంలో ఆపుతో అందరికీ నీటిని సరఫరా చేస్తూ వారి నుండి ఉండి రూపంలో విరా ళాలు సేకరిస్తూ ఆయన దేవాలయ నిర్మాణం లో ప్రముఖ పాత్ర వహించాడు అలాగే చుట్టుపక్కల ప్రాంతాలవాసులు దేవాలయ అభివృద్ధికి ఎంతగానో సహకరించారు బయట ప్రాంతం నుంచి కూడా అనేక మంది ధర్మకర్తలు దేవాలయ నిర్మాణానికి సహకరిం చారాని బాలయ్య ధర్మకర్త రామచంద్రయ్య స్వామి తెలియజేశాడు రామచంద్రయ్య స్వామి తన సొంత ఆస్తిని కూడా చాలా బాగమ్ అమ్మిదేవాలయ నిర్మాణంలో విని యోగించాడని చర్చించుకుంటూ ఉంటారు ఎంతగా ఆయన దేవుడిని ఆరాధిస్తాడంటే ఆ ప్రాంతంలోఎటువంటిజనసంచారం లేన ప్పుడు ఒక్కడే దేవుడికి పూజలు చేసుకుంటూ రాత్రిపూట కూడా దేవుడు సంరక్షణలోనే ఉండేవాడు ఎక్కడో కథలు పురాణాలలో మనం చూస్తుంటాం కానీ అంతగా దేవుడిని ఆరాధించే భక్తులు ప్రత్యక్షంగా మన ముందు కూడా ఉంటారు అనడానికి రామచంద్రయ్య స్వామి ప్రత్యక్ష నిదర్శనం నేడు ఆ ప్రాం తంలో వెళ్లే ప్రయా ణికులకు ఆంజనేయ స్వామి గుడి ఎందరికో ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపయోగపడుతుంది అనడంలో సందేహమే లేదు పెంచల నరసింహా స్వామి తిరుణాల జరిగేటప్పుడు వేలాదిమంది భక్తుల పెంచలకొనకు ఈ ప్రాంతం నుంచి వెళు తుంటారు వారందరికీ కూడా అనేక రకాలుగాఈ దేవాలయం ఉపయోగపడు తుందిదగ్గర చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ఈ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారుముఖ్యంగాగత కొన్ని సంవత్సరాల నుంచి రాజుగుంట సర్పంచ్ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తెలియజేస్తున్నారు



# ప్రమాదం జరిగితే అధికారులు బాధ్యత తీసుకుంటారా అంటున్న గిరిజన వాసులు

వైయస్సార్ ఎస్సీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం పైన వెళుతున్న విద్యుత్ వైర్లు తొలగించాలని వినతి

చిట్వేలి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మైలపల్లి పంచాయతీ వైయస్సార్ ఎస్ టి కాలనీ లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వారి పాలిట శాపంగా పరిమళించింది చిన్నారులు చదువుకుంటున్న ప్రదేశంలో అంగన్వాడి స్కూలు మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం పైన విద్యుత్తు తీగలు వెళు తున్నాయని అనేకసార్లు అధికారులు దృష్టికి సమస్యలు తీసుకువచ్చినప్పటికీ పరిష్కారం చూపకపోవడం మండల విద్యుత్ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి సమస్యల పరిష్కరించడంలో విఫలమవుతున్న అధికారులు వారి బాధ్యత పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థమవుతుంది పైసలు ఉంటేనే పనులు జరుగుతున్నాయా ఆ పైసలు మేము ఇచ్చుకోలేకపోతున్నాము ఒకవేళ అలాంటి పరిస్థితి ఉంటే మా సమస్యకు పరిష్కారం ఎట్లా జిల్లా కలెక్టర్ కి సమస్య విన్నవించడం



తప్ప వేరే పరిష్కార మార్గమే లేదా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఒకవేళ జరగరానిది ఏదైనా జరిగితే అధికారులే బాధ్యత తీసుకుంటారా అని కాలనీవాసులు తమ ఆగ్రహాన్ని ఆక్రశాన్ని తెలియజేశారు

## జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం

**రాజంపేట రూరల్, మేజర్న్యూస్ :** ఈనెల మార్చి 14వ తేదీన పిఠాపురం చిత్రాలలో జరగబోతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ ఎల్లటూరు శ్రీనివాసరాజు కోరారు. మంగళవారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వెల్లటూరు భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, జనసైనికులు మరియు జనసేన వీర మహిళలు అందరూ




కలిసికట్టుగా పాల్గొని పండుగ చేసుకుందా మన్నారు. అనంతరం చలో పిఠాపురం గోడపత్రాలను ఆవిష్కరించారు . ఈ కార్యక్ర మంలో రాజంపేట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## డాక్టర్ సంగరాజు నందిత వర్మ ఎంబీబీఎస్ స్నాతకోత్సవం



**రాజంపేట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నందలూరు మండలం టీవీ రాచపల్లి గ్రామ నివాసి సంగరాజు రామాంజ నేయ రాజు (రాజా), మాధవి కుమార్తె డాక్టర్ సంగరాజు నందిత వర్మ కి మంగళవారం కర్నూల్ మెడికల్ కాలేజీ నందు ఎంబిబిఎస్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం అంగరంగ వైభో గంగా జరిగినది. ఈ కార్యక్రమం లో డాక్టర్ సంగరాజు నందిత వర్మ కి కర్నూల్ మెడికల్ కాలేజీ నందుమేనేజ్మెంట్వారు గ్రాడ్యు యేషన్ పట్టా ప్రదానం చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**గాలివీడు,మేజర్న్యూస్ :** పట్టణంలో భిక్షాటన చేసుకునే గుర్తు తెలియని వ్యక్తి కడప రిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడని ఆచూకీ తెలిసిన వారు పోలీసులు దృష్టికి తీసుకురావాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడు తూ గత ముప్పై సంవత్సరా లుగా గాలివీడు పట్టణం గేటు పరిసర ప్రాంతాల్లో



భిక్షాటన చేసుకుంటూ మతిస్థిమితం లేక వీధుల్లో తిరుగుతుం దేవాడన్నారు. అయితే అనారోగ్యంతో రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్పష్టం చేశారు. మృతిడికి సంబంధించిన వారు గానీ బందువులు గానీ గుర్తుపట్టిన వెంటనే గాలివీడు ఎస్సై 9121 100556 సెల్ నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## బేటీ బచావో...బేటీ పడావో వారోత్సవాలు

– ఐసీడీఎస్ సూపర్వైజర్ గౌరీదేవి వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మార్చి 8వ తేదీ వరకు బేటీ బచావో...బేటీ పడావో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ గౌరీదేవి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కాండ్లమడుగు సెక్టారు గోళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లింగ వివక్షత,గర్భస్రావాలను నిరోధించడం, ఆడపిల్లలను ఎదగనిద్దాం...ఆడపిల్లలను చదవనిద్దాం వారిని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్య మన్నారు. సమా జంలో ఆడపిల్లలు ఎంతో ప్రావీణ్యం సాధి ంచి,మహిళలుఒంటరిగా స్వేచ్ఛగా తిరిగే టట్లు అవగాహన కల్పించాలన్నారు. ఆడ బిడ్డలే జగతికి మూలమని,వారిచేత చెట్లను నాటించడం,ర్యాలీ,సమావేశాలునిర్వ హించ డం,ఎలామెలగాలి,చదవాలి,బాల్య వివాహాల నిర్మూలన,కిశోరీ బాలికల వ్యక్తిగత పరిశు భ్రత,తీసుకోవాల్సిన ఆహారాల పట్ల క్లుప్తంగా అవగాహనకల్పించారు. పాఠశాల ఉపాధ్యా యునీ,ఉపాధ్యాయులుజీ.ఎం.ఎస్.కే.లు తు లసీ,ఎస్.కరిష్మా,ఏఎన్ఎంహసీనా,అంగ న్వా డీకార్యకర్తలుటి.అమరావతి,ఎస్.సల్మా భాను, ఎస్.మస్తానీ,కిశోరీబాలికలు పాల్గొన్నారు.




# కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తా

బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

**రాజంపేట ,మేజర్న్యూస్ :** కేంద్రీయ విద్యాలయాలోని సమస్య లను పరిష్కరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల వినతి మేరకు ఆయన మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది కొరత ఉన్నట్లు తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన సాయి లోకేష్ ఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ కమిషనర్ నిధి పాండేను చరవాణి ద్వారా సంప్రదించి సమస్యను మెయిల్ ద్వారా తెలియజేయగా... త్వరలోనే ఉపాధ్యా యులను నియమించి సమస్యను పరిష్కరిస్తానని నిధి పాండే హామీ ఇచ్చారు. ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాఠశాలలోని 16 మంది బాలికలు జాతీయస్థాయికి ఎంపికై రాజస్థాన్ లో ఆడటం జరిగింది అని ఉపాధ్యాయ బృందం స్థాయిలోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వారికి శిక్షణ కొరకు సరైన ఆటస్థలం లేదని, కేంద్రీయ విద్యాలయ కు పక్కనే ఉన్న జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వారికి శిక్షణ కొరకు అనుమతి మంజూరు చేస్తే విద్యార్థినిలు జాతీయస్థాయిలో రాణించి పాఠశాలకు, రాజంపేట ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని కోరారు. వెంటనే స్పందించిన సాయి లోకేష్ ఆట స్థలం అనుమతి కొరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు కృష్ణ యాదవ్, సుబ్బరాయుడు, రమణ, ప్రసాద్ రెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు...మీ భూ ఆక్రమణలు జగమెరిగిన సత్యం



- ఈ వాస్తవాలను కప్పిపుచ్చుకునేందుకే బినామీలను రెచ్చగొట్టే అనుచిత వ్యాఖ్యలు చేయించడం నీ చేతగాని తనం
- మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు

**వీరబల్లి, మేజర్ న్యూస్ :** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి భూ ఆక్రమణలు జగమెరిగిన సత్యం అని మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి గతంలోనూ, ఇప్పుడు చేసిన భూ ఆక్రమణలు, తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాల అవినీతి వెలుగులోకి వచ్చినందున ఆస్తులు ప్రభుత్వం స్వాదీనం చేసుకుంటుందన్న భయంతో అక్రమాలను వెలికి తీసిన వారిపై బడుగు బలహీన వర్గాల వారిని రెచ్చ గొడుతూ ఎమ్మెల్యే అక్రమ ఆక్రమణల వాస్తవాలను డైవర్ట్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు ప్రభుత్వ భూమిని వందల ఎకరాల ఆక్రమణ చేసి సేవా కార్యక్రమాలకు ఉపయోగపడ తానని బొంకు మాటలు మాట్లాడాడని అన్నారు. ప్రభుత్వ భూమిలో 100 ఎకరాల్లో ఆకేపాటి ఎస్టేట్ నిర్మించడం వైకాపా నాయకులు వక్ర బుద్ధికి నిదర్శనంగా కనబడుతూనే ఉందన్నారు. పేద రైతు కుటుంబానికి ప్రభుత్వ భూమి పట్టా 1-50 నుంచి 2, 2-50 ఎకరాలు మాత్రమే కేటాయిస్తారు, అలాంటిది వందల ఎకరాలు వారికి ఏలా సంక్రమించింది అని ప్రశ్నించారు. ఒకే కుటుంబం పేరిట 40 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆన్లైన్ చేసుకోవడం ఆ ప్రాంత బడుగు బలహీన వర్గాల కడుపు కొట్టడం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆన్లైన్ చేసుకొని అమర్నాథ్ రెడ్డి పేరిట ఉన్న భూమిని ఆయన భార్య సుజనా పేరిట రిజిస్ట్రేషన్ చేయించడం, అనిల్ కుమార్ రెడ్డి భార్యకు, భార్య భర్తకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ఎంత నీచమైన ప్రవర్తననో ఆధారాలతో సహా ప్రపంచానికి అర్థం అవుతుంది అన్నారు. అమర్నాథరెడ్డి నువ్వు ప్రజానాయకుడు అయితే బడుగు బలహీన వర్గాలకి ద్రోహి కాకపోతే నువ్వు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరుగు ఇచ్చెయ్, బడుగు బలహీన వర్గాల పేరుతో నువ్వు ఆక్రమించిన భూముల్ని పేదలకు ఇచ్చేయి, లేదంటే ఈ కూటమి ప్రభుత్వమే నీకు సరైన గుణపాఠం చెబు తుంది అన్నారు. నీ అక్రమాలను బయట పెట్టినందుకు రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు పై నీ బినామీలను మరియు దళితులను రెచ్చగొట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం నీ చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. తప్పు చేసిన ఎవరైనా చట్టం నుంచి తప్పించు కోలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్నాగార్జునాచారి,మండల ఉపాధ్య క్షులుఆంజనేయులు,మాజీసర్పంచ్ మల్లిఖార్జున, మధు నాయుడు, సంతోష్ కుమార్, నేతిరమేష్బాబు, ధర్మా రెడ్డి, బిసి నాయకులు సుధాకర్, రామకృష్ణ రాజు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడతామా...మా గురించి మాట్లాడే స్థాయి నీదా...!



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఢీకొన్న చరిత్ర నాది నువ్వెంత అంటూ రాజంపేట ఎమ్మెల్యే అమర్ రెడ్డి పై టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి విరుచుకుపడ్డాడు. మంగళవారం రాజంపేటలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూమేడా కుటుంబ స్థాయిని గురించి మాట్లాడే అర్హత రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డికి లేదని, 2006 జిల్లా పరిషత్, 2009 జనరల్ ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరులో ఢీకొని రాజకీయాలు చేసిన చరిత్ర నాది అని, నా గురించి నీకు మాట్లాడే స్థాయి కాదు మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాద్ రెడ్డి పై టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడా కుటుంబ చరిత్ర గురించి చెప్పాలంటే మా పెదనాన్న కొడుకు మా అన్న మల్లికార్జున రెడ్డి 10 సంవత్సరాలు రాజంపేట ఎమ్మెల్యేగా పనిచేసి 2014 నుంచి 19 వరకు 700 కోట్ల రూపాయలు నిధులతో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసిన ఘనత కూడా మా మేడా కుటుంబానికే దక్కుతుందన్నారు. మేడా కుటుంబం అంటే సున్నితమైన కుటుంబం మల్లికార్జున రెడ్డి సౌమ్యుడు, మంచి వ్యక్తి కాబట్టి ఆయన మీద నువ్వు తప్పుడు పోస్టర్లు వేయించావ్. మల్లికార్జున రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ రానివ్వకుండా ఆపడానికి నువ్వు చేసిన కుట్రలు కుతంత్రాలు అన్ని తెలుసు అంటూ విరుచుకుపడ్డారు. నీకు దమ్ముంటే నాపైన వేయించు పోస్టర్లు అంటూ ఫైర్ అయ్యారు. మేడా మల్లికార్జున రెడ్డి లా నేను అంత సౌమ్యున్ని కాదనీ. నా వెంట్రుక కూడా నీవు పీకలేవు నీ చరిత్ర నా నోటితో చెప్తే ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందన్నారు. నువ్వు ఎవరో ఎవరికీ తెలియదు ఆకేపాడు అంటే గోపాల్ రెడ్డి నాయకుడంటే ఆయనే. ఆయన పుణ్యంతో నువ్వు ఎవరో తెలిసింది. ఆయన కొడుకుల్ని తొక్కుకుంటూ నువ్వు పైకి వచ్చావు. నీకున్న రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డితో లేకుండా సానిహిత్యం అంటే వాళ్ల కార్లకుడోర్తీయడం డోర్ వేయడం దండాలు పెట్టడం ఇలా చేసుకుంటూ రాజశేఖర్ రెడ్డి దయవల్ల నువ్వు ఎమ్మెల్యే అయ్యావ్. కారు డోర్లు తీసి దండాలు పెట్టే అలవాటు మాకు లేదు. స్థాయి గురించి మాట్లాడాల్సి వస్తే మీ స్థాయి గురించి చెప్తే ఒకరోజు అంతా పడుతుంది. టంగుటూరులోగజ్జల ఈశ్వం య్యను రెచ్చగొట్టి సర్పంచ్ గా పోటీ చేయించి ఈశ్వరయ్య 15 లక్షలు అప్పుల ఎలా చేశావు. ఆ తర్వాత అతని వదిలేసావ్ ఇది ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చరిత్ర అన్నారు. రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చరిత్ర పై మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు విడుదల చేసిన శ్వేత పత్రాన్ని చదివి వాటికి స్పందించి సమాధానాలు చెప్పాలన్నారు.

# జిల్లాలో ఆధార్ నమోదు పెంచాలి

- సచివాలయాల్లో మెరుగైన ఆధార్ సేవలు అందించాలి - పిల్లల ఆధార్ నమోదు శాతాన్ని పెంచాలి
- ఆధార్ నమోదులో తప్పుల శాతం తగ్గాలి - జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు



**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:** జిల్లాలో ఆధార్ నమోదు శాతం పెంచేందుకు అధికారులు అందరూ సమన్వయంగా కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ సమీకరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ స్టేట్ రీజనల్ కార్యాలయ సహాయ మేనేజర్ దామోదర్ జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతి, 0- 5 పిల్లల నమోదు, మొబైల్ బయోమెట్రిక్ యూనిట్లు, నమోదు సందర్భంగా తిరస్కరణకు గురవుతున్న అంశాలు, సాంకేతిక సమస్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో సచివాలయాలు, పోస్ట్ ఆఫీస్ లు, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ మరియు ఇతరత్రా మొత్తంగా 212 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయన్నారు. సచివాలయాలు, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులలో ఆధార్ నమోదు శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సచివాలయాల్లో ఆధార్ సేవలు మెరుగు పరచాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. 0-5 వయసున్న పిల్లల నమోదు లో దాదాపు 28 వేలకు పైబడి పెండింగ్ ఉన్నాయని వీటన్నింటినీ నమోదు అయ్యేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా కాలేజీలు ఇంజనీరింగ్ కళాశాలలో కూడా మొబైల్ ఆధార్ నమోదు కేంద్రాలను నిర్వ హించాలని సూచించారు. జిల్లాలో కెవిపల్లి, తంబళ్లపల్లి, వీరబల్లిలలో ఆధార్ కేంద్రాలు లేవని, అక్కడ కేంద్రాల ఏర్పాటుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. ఆధారు నమోదు సమయంలో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలని ఈ మేరకు ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు జిఎస్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, డీఈవో సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ ఇంచార్జి అధికారి రమాదేవి, ఎల్ డి ఎం ఆంజనేయులు, జిఎస్డబ్ల్యూఎస్ అధికారులు, వివిధ బ్యాంకర్లు, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

# నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకం

- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో అవగాహన

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు పాత్ర పోషిస్తాయని తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై మంగళవారం చిప్పిలి గ్రామం నందు కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి తాలూకా సిఐ కళా వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దొంగల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇళ్లకు, దుకాణాలకు,సీసీ కెమెరాలు బిగించుకోవడం ద్వారా చోరీలకు పాల్పడే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. దొంగల బారి నుండి జాగ్రత్తగా ఉండాలని ఆయన సలహాలు,సూచనలు చేశారు. అందుకు ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చిప్పిలి హరి,చిప్పిలి కృష్ణారెడ్డి,నక్కలదిన్నే మేస్త్రి శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

